# త్వరలో పబ్లిక్ డొమైన్‌లోకి మూసీ డీపీఆర్

**- ఎమ్ఆర్‌డిసిఎల్ ఎమ్‌డి నరసింహారెడ్డి**

**● ఉప్పర్‌పల్లి, హైదర్‌గూడ బాధితులకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలి: మొంద్ర కొమురయ్య**



ఇది కద నిజం, హైదరాబాద్: మూసీ నది ప్రక్షాళన మరియు గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను త్వరలోనే పబ్లిక్ డొమైన్ మరియు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి. నరసింహారెడ్డి వెల్లడించారు. మూసీ నది అభివృద్ధి, సుందరీకరణ పనుల్లో భాగంగా భూములు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం తరపున పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని ఆయన స్పష్టమైన భరోసా ఇచ్చారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ మొదటి దశలో భాగంగా చేపడుతున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న ఉప్పర్‌పల్లి, హైదర్‌గూడ ప్రాంత రైతులు, బాధితుల తరపున రంగారెడ్డి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు మొంద్ర కొమురయ్య, జయానంద్ రెడ్డి మరియు సామాజిక కార్యకర్తలు గురువారం ఎంఆర్‌డిసిఎల్ కార్యాలయంలో మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా బాధితుల సమస్యలపై ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుత బహిరంగ మార్కెట్ ధరలను పరిగణనలోకి తీసుకుని, నిర్వాసితులకు భారీగా పరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్‌డి నరసింహారెడ్డి మాట్లాడుతూ మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అత్యంత చారిత్రాత్మకమైనదని, హైదరాబాద్ నగర ముఖచిత్రాన్ని మార్చే కీలకమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ నది రూపురేఖలను మార్చే బృహత్తర కార్యక్రమానికి స్థానిక ప్రజలు, రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చట్టనిబంధనలకు లోబడి, భూములు కోల్పోతున్న ప్రతి ఒక్కరికీ ఆమోదయోగ్యమైన పరిహారం అందిస్తామని, ఎవరికీ ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఇప్పటికే సమగ్ర ప్రణాళికతో కూడిన డీపీఆర్ సిద్ధమైందని, దానిని త్వరలోనే ప్రజల పరిశీలనార్థం వెబ్‌సైట్‌లో ప్రదర్శిస్తామని పునరుద్ఘాటించారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడొద్దు

**- ఆప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రాము గౌడ్**

**● విద్యార్థుల నష్టపోకుండా ప్రభుత్వం వెంటనే లిఖితపూర్వక హామీ ఇవ్వాలి**



ఇది కథ నిజం, హైదరాబాద్:

తెలంగాణలో పాలిటెక్నిక్ విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం ఆందోళనలకు దిగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర రాము గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97 ద్వారా పాలిటెక్నిక్ విద్యను 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' పరిధిలోకి తీసుకురావడంపై విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని ఆయన తెలిపారు. పాలిటెక్నిక్ విద్య అనేది కేవలం నైపుణ్య శిక్షణ మాత్రమే కాదని, అదొక ప్రత్యేకమైన సాంకేతిక విద్యా వ్యవస్థ అని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం పాలిటెక్నిక్ విద్యార్థులకు డిప్లొమా పూర్తయ్యాక టీజీ ఈసెట్ ద్వారా బి.ఇ లేదా బి.టెక్ లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో చేరే ల్యాటరల్ ఎంట్రీ అవకాశాలు ఉన్నాయని రాము గౌడ్ గుర్తుచేశారు. అయితే జీవో 97 అమలులోకి వస్తే తమ ఉన్నత విద్యా అవకాశాలు దెబ్బతింటాయేమోనని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే జీవో 97 పై స్పష్టతనివ్వాలని, విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి నష్టం జరగదని లిఖితపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే టీజీ ఈసెట్ ద్వారా బి.టెక్ ల్యాటరల్ ఎంట్రీ అవకాశాలను యథాతథంగా కొనసాగించాలని, ఎస్బీటిఇటి భవిష్యత్తు మరియు పాత్రపై స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులతో వెంటనే చర్చలు జరపాలన్నారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యను పరిష్కరించి, పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర సీనియర్ నాయకులు దర్శనం రమేష్, కొడంగల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ.**

**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోగు శ్రీనివాస్.**



ఇది కద నిజం :జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోగు శ్రీనివాస్ అధ్యక్షతన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ.. ఆగస్టు 20న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సద్భావనా దివస్‌ను నిర్వహిస్తారని తెలిపారు. యువతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేయడంలో, దేశంలో ఆధునిక సమాచార సాంకేతికతకు పునాది వేయడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని అన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధి, విద్యా రంగంలో ఆధునికీకరణకు ఆయన ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు కారుపోతుల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మధార్, కార్యదర్శి పెనుగొండ రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, బీసీ సెల్ అధ్యక్షులు ఐలేష్ యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్, మండల నాయకులు కమ్మగని నాగయ్య, పన్నీరు వెంకన్న, భూమా రంగయ్య, సోమల్లయ్య, సుధాకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు సలీమ్, అబ్బసలీ, కిషన్ నాయక్, సురేష్, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**● బిజెపి జిల్లా నాయకులు కుందు మహేందర్ రెడ్డి**




ఇది కద నిజం న్యూస్ వర్ధన్నపేట/ఆగస్టు 20

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలంలో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నా రైతులను పట్టించుకోకుండా అన్యాయం చేస్తుందని బిజెపి జిల్లా నాయకులు కుందు మహేందర్ రెడ్డి విమర్శించారు.కష్టకాలంలో రైతులకు దేవాదుల మరియు ఎస్ఆర్ఎస్పి కాలువల ద్వారా పంటలకు నీరు అందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు రైతుల బాధలను విస్మరించి గాలికి తిరుగుతున్నారని అన్నారు.

దేవాదుల కెనాల్ ద్వారావరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలోని చాలా మండలాలకు నీరు అందాల్సి ఉండగా,ఇప్పటివరకు వర్ధన్నపేట మండలానికి చుక్క నీరు కూడా ఇవ్వలేదని తెలిపారు. మండల రైతులను ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.వర్షాలు పడతాయని ఆశతో పంటలు వేసుకొని వేల రూపాయలు ఖర్చు చేసి విత్తనాలు మరియు ఎరువులు కొనుగోలు చేసిన రైతుల పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని, రైతన్నలు బోరున విలపిస్తున్నా పట్టించుకునే నాధుడు లేడని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ప్రభుత్వం ఆగస్టు 14వ తేదీన రైతు బీమా పథకం కోసం చెల్లించాల్సిన ప్రీమియం చెల్లించకుండా రైతులకు ఉన్న బీమా సౌకర్యాన్ని కూడా అందకుండా చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు అన్యాయం చేస్తుందని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఎస్ఆర్ఎస్పి మరియు దేవాదుల నీటిని అందించే విధంగా చర్యలు తీసుకొని రైతన్నల పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాజకీయాలకు అతీతంగా రైతన్నలందరినీ కలుపుకొని ధర్నాలు,నిరాహార దీక్షలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సీఎం రేవంత్ రెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డిపై వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**- ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు**



ఇది కద నిజం న్యూస్ హన్మకొండ/ఆగస్టు 20

సీఎం రేవంత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిపై ఇటీవల చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే ఆర్ నాగరాజు అన్నారు. గురువారం డీసీసీ భవన్లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీలో పెద్దలను గౌరవించడం తమ సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. కుటుంబ విషయాలను బహిరంగంగా ప్రస్తావిస్తూ రాజకీయ వ్యాఖ్యలు చేయడంపై మండిపడ్డారు.ఇలాంటి వ్యాఖ్యలు చేసే ముందు సంబంధిత నాయకులు ఒకటికి రెండుసార్లు పునరాలోచించుకోవాలని సూచించారు.గతంలో పార్టీ అధిష్టానం సూచనల మేరకు తాము మౌనంగా ఉన్నామని తెలిపారు. అయితే ఇకపై సీఎం, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పార్టీ నాయకులు పరస్పర గౌరవాన్ని కాపాడుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,మాజీ మేయర్ గుండు సుధారాణి,హన్మకొండ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్,జిల్లా ముఖ్యనాయకులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

**తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన రేగొండ జర్నలిస్టులు**



ఇది కద నిజం న్యూస్ భూపాలపల్లి రేగొండ

రేగొండ మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ రేగొండ మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు గురువారం తహసీల్దార్ శ్వేతారావును మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ,స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించి సహకరించాలని కోరారు.ఇందుకు తహసీల్దార్ శ్వేతారావు సానుకూలంగా స్పందిస్తూ,మండల సర్వేయర్ ద్వారా ప్రభుత్వ స్థలాలను పరిశీలింపజేసి ప్రెస్‌క్లబ్ స్థల కేటాయింపునకు తనవంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అలాగే నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుంకరి శ్రీధర్, గౌరవ అధ్యక్షుడు నామాల రమేష్, గౌరవ కార్యదర్శి ఆకుల వెంకటేష్, కోశాధికారి బత్తుల ఆనంద్, ఉపాధ్యక్షులు పల్నాటి రాజు, గన్‌రెడ్డి కరుణాకర్‌రెడ్డి, కార్యదర్శి గంగిరేణి రమేష్, కార్యవర్గ సభ్యులు బోయిని రాజు,బత్తుల వెంకటేశ్వర్లు, బండి సమ్మయ్య, వెంగళ రణధీర్, గుర్రం స్వరాజ్, బండారి తిరుపతి, ప్రవీణ్, గునిగంటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూపిరెడ్డిపల్లి మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఇది కద నిజం న్యూస్ భూపాలపల్లి రేగొండ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా మేడిపల్లి వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా బండారి జనార్ధన్, కోశాధికారిగా మంచిపెల్లి వెంకటేష్, ఉప కోశాధికారిగా పగడాల సదానందం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మేడిపల్లి వెంకటేష్ మాట్లాడుతూ,తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి పాటుపడుతూ,మున్నూరు కాపుల సంక్షేమం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, సభ్యులు పంచగిరి బాబురావు, అగయ్య, సుధాకర్ , ప్రకాశ్, తోట శ్రీనివాస్, సర్వ్ రవి, సర్వ్ కుమారస్వామి, రాజు, తోట రాంకిషన్, మేడిపల్లి అశోక్, రావుల సారయ్య, నర్సయ్య, సమ్మయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




ఇది కద నిజం న్యూస్ భూపాలపల్లి రేగొండ

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను రేగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పున్నం రవి ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరిగింది.ఈ వేడుకలకు డీసీబీ జిల్లా డైరెక్టర్,చెల్పూర్ సింగిల్ విండో చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి,జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు ఇందిరాగాంధీ విగ్రహానికి,రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ,దేశ సమగ్రతకు,అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ముఖ్యంగా దేశంలో ఐటీ,టెలికాం,సాంకేతిక రంగాలలో ఆయన తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణలే నేటి ఆధునిక డిజిటల్ భారతానికి బలమైన పునాదులు వేశాయని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మండల,జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ,ప్రస్తుత ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆగస్టు 24 న రాష్ట్రవ్యాప్త ఆటోల బంద్ ను జయప్రదం చేయండి:సీఐటీయూ"

**● ఆటో డ్రైవర్లకు రేవంత్ రెడ్డి హామీ 12 వేలు ఇవ్వాలి:**

**చలమాల విఠల్ రావు,(సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు)**





సత్తుపల్లి/పెనుబల్లి,ఆగస్టు,20(ఇది కద నిజం) న్యూస్: నియోజకవర్గ పరిధిలోని పెనుబల్లి మండలంలోని వియం బంజర్ సెంటర్లో కొత్తగూడెం రోడ్డు ఆటో అడ్డాలో కార్మికుల సంబంధించి బందు జయప్రదం చేయాలని పోస్టర్, ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జే పుల్లారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు మాట్లాడుతూ ఈనెల 24వ తారీఖున జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర బందును జయప్రదం చేయాలని, ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, ఆర్టీసీ యాజమాన్యానికి ఎలక్ట్రికల్ ఆటోలు ఇవ్వాలనే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని, ఈ డిమాండ్స్ సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో 24 వ తారీకు జరిగే బందును జయప్రదం చేయలేని అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు చిట్టి మొదల.కృష్ణ,నల్లమల్ల అరుణ్ ప్రతాప్, ఆటో వర్కర్స్ యూనియన్ బాధ్యులు ఎస్కే బాజీ ఎం. విజయ్, వి. శ్రీనివాస్, ఆర్. వెంకటేశ్వరావు,జే. వెంకటేశ్వరరావు, మిద్దె శ్రీను, పూదూరి.చంటి, నాగేశ్వరావు, ఆర్. సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.